వికీపీడియా
స్వేచ్ఛా విజ్ఞాన సర్వస్వము

టి.విశ్వనాథన్

తంజావూరు విశ్వనాథన్ (13 ఆగష్టు 1927 – 10 సెప్టెంబరు 2002) ఒక కర్ణాటక సంగీత విద్వాంసుడు. ఇతడు వేణునాదంతో పాటుగా గాత్రంలో కూడా నిష్ణాతుడు.

టి.విశ్వనాథన్	
	
వ్యక్తిగత సమాచారం	
జననం	1927 ఆగస్టు 13 మద్రాసు, తమిళనాడు, భారతదేశం
మరణం	2002 సెప్టెంబరు 10 (వయసు: 75) హార్ట్‌ఫోర్డ్, కనెక్టికట్, అమెరికా
సంగీత శైలి	కర్ణాటక సంగీతం
వృత్తి	కర్ణాటక వాద్య కళాకారుడు
వాయిద్యాలు	వేణువు

ఆరంభ జీవితం, నేపథ్యం

ఇతడు 1927, ఆగష్టు 13న మద్రాసులో జన్మించాడు. ఇతడు కర్ణాటక సంగీత వీణ విద్వాంసురాలు "వీణ ధనమ్మాళ్" మనుమడు. ఇతని అక్క తంజావూరు బాలసరస్వతి పద్మవిభూషణ్ పురస్కారం పొందిన భరతనాట్య కళాకారిణి.[1] ఇతని అన్న టి.రంగనాథన్ మార్దంగికుడు.[2]

ఇతడు సంగీత కళాకారుల కుటుంబంలో జన్మించినా తన 8వ యేట చెన్నై నుండి 200 మైళ్ళ దూరంలో ఉన్న తంజావూరు వెళ్ళి అక్కడ టి.ఎన్.స్వామినాథ పిళ్ళై వద్ద గురుకుల పద్ధతిలో సంగీతం నేర్చుకున్నాడు. టి.ఎన్.స్వామినాథ పిళ్ళై మద్రాసుకు మకాం మార్చిన తరువాత తన ఇంటికి తిరిగి వచ్చి పిళ్ళై వద్దనే 20 సంవత్సరాలు సంగీత శిక్షణ తీసుకున్నాడు. [1]

వృత్తి

ఇతడు తన కుటుంబ సంగీత వారసత్వాన్ని, తన గురువు సంప్రదాయాన్ని పుణికి పుచ్చుకుని వేణువును గాత్రానికి అనుగుణంగా, పాట సాహిత్యానికి న్యాయం చేకూర్చేలా పలికించేవాడు. తాను గాత్రంలో శిక్షణ తీసుకోకున్నా కొన్ని సార్లు వేణుగానం చేస్తూనే మధ్యలో వేణువును ఆపి గానం చేసేవాడు. ఇతడు సంగీత కచేరీలు చేయడం మాత్రమే కాకుండా నృత్యాలకు సహకళాకారుడిగా వేణుగానం చేసేవాడు. ఇతడు తన వేణువుతో అనేక కృతులు, కీర్తనలు, పదాలు, జావళీలు, తిల్లానాలు పలికించేవాడు. ఇతడు అనేక మంది విదేశీ శిష్యులకు, మన దేశంలోని వారికి గాత్ర సంగీతంలో శిక్షణ ఇచ్చాడు. ఒక్క టి.ఆర్.మూర్తికి మాత్రం వేణుగానం నేర్పించాడు.

ఇతడు జాన్ హిగ్గిన్స్ అనే విదేశీయుణ్ణి కర్ణాటక సంగీత వేదికలపై ప్రదర్శనలు ఇవ్వడానికి బాధ్యత వహించాడు. దక్షిణ భారత సంగీత రసికులు ఆ శిష్యుణ్ణి "హిగ్గిన్స్ భాగవతార్"గా అభిమానించారు.[2]

విశ్వనాథన్ 1958లో అమెరికాకు ఫుల్‌బ్రైట్ ఫెలోషిప్ కోసం వెళ్ళి లాస్ ఏంజెల్స్‌లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో 1958 నుండి 1960 వరకు ఎథ్నోమ్యూజికాలజీ చదివాడు. తరువాత ఇతడు భారతదేశానికి తిరిగి వచ్చి మద్రాసు విశ్వవిద్యాలయంలో సంగీత విభాగానికి 1961 నుండి 1965 వరకు అధిపతిగా పనిచేశాడు. 1966లో ఇతడు అమెరికాలో స్థిరపడ్డాడు. అక్కడ కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్‌లో సంగీత అధ్యాపకునిగా పనిచేశాడు.[1]1975లో వెస్లియన్ విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి పొంది ఆ విశ్వవిద్యాలయంలో చాలా

సంవత్సరాలు అధ్యాపకునిగా పనిచేశాడు. ఇతని శిష్యులలో అనురాధ శ్రీరామ్, టి.ఆర్.మూర్తి, జాన్ హిగ్గిన్స్, డగ్లాస్ నైట్, డేవిడ్ నెల్సన్ మొదలైన వారున్నారు. ఇతని సోదరి బాలసరస్వతిపై సత్యజిత్ రే తీసిన డాక్యుమెంటరీ చిత్రం **బాల**కు ఇతడు, ఇతని సోదరుడు రంగనాథన్ సంగీతాన్ని అందించారు.[1][3]

ఇతడు కనెక్టికట్ లోని హార్ట్‌ఫోర్డులో 2002 సెప్టెంబరు 10వ తేదీన గుండెపోటుతో మరణించాడు. ఇతనికి భార్య జోసెఫా విశనాథన్, కుమార్తె జయశ్రీ, ఇద్దరు కుమారులు (కుమార్, కేరీ)లు ఉన్నారు.[2]

పురస్కారాలు

విశ్వనాథన్ 1978లో "తమిళనాడు ఐయల్ ఇసై నాటక మన్రమ్"చే కళైమామణి పురస్కారాన్ని పొందాడు. 1987లో సంగీత నాటక అకాడమీ అవార్డును పొందాడు. 1988లో మద్రాసు సంగీత అకాడమీ ఇతనికి సంగీత కళానిధి పురస్కారాన్ని అందించింది.[4]

1992లో అమెరికా ప్రభుత్వం ఇతనికి "నేషనల్ హెరిటేజ్ ఫెలోషిప్"ను ప్రదానం చేసింది. ఈ ఫెలోషిప్‌ను సాధించిన మొట్టమొదటి భారతీయుడు ఇతడే.[5] అదే సంవత్సరం "అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడిస్" నుండి రీసెర్చ్ ఫెలోషిప్ లభించింది.[1]

మూలాలు

1. Govenar, Alan (2001). "T. Viswanathan: Asian American Flute Player (South Indian)". *Masters of Traditional Arts: A Biographical Dictionary*. Vol. 2. Santa Barbara, CA: ABC-Clio. pp. 645–647. ISBN 1576072401. OCLC 47644303 (https://search.worldcat.org/oclc/47644303).
2. "Tanjore Viswanathan, 75, Indian Musician" (https://www.nytimes.com/2002/09/17/obituaries/17VISW.html?ex=1153195200&en=b00a7c5897248aab&ei=5070). *The New York Times*. 17 September 2002. Retrieved 2 December 2017.
3. "T. Viswanathan: South Indian Flute Master" (https://www.arts.gov/honors/heritage/t-viswanathan). *www.arts.gov*. National Endowment for the Arts. n.d. Retrieved December 14, 2020.
4. Poursine, Kay (October 2002). "Profile: T Viswanathan (1927 – 2002)" (http://narthaki.com/info/profiles/profil20.html). *narthaki.com*. Retrieved 2 December 2017.
5. "NEA National Heritage Fellowships 1992" (https://web.archive.org/web/20200629085045/https://www.arts.gov/honors/heritage/year/1992). *www.arts.gov*. National Endowment for the Arts. Archived from the original (https://www.arts.gov/honors/heritage/year/1992) on June 29, 2020. Retrieved December 14, 2020.

బయటి లింకులు

- T Viswanathan page (http://www.musicalnirvana.com/carnatic/t_viswanathan.html) Archived (https://web.archive.org/web/20120204092756/http://www.musicalnirvana.com/carnatic/t_viswanathan.html) 2012-02-04 at the Wayback Machine at MusicalNirvana.com site
- T. Viswanathan page (http://dpnelson.web.wesleyan.edu/viswanathan.html) from David Nelson site
- T. Viswanathan tribute (https://web.archive.org/web/20120217131055/http://www.afropop.org/multi/feature/ID/148/Viswanathan+Dies) from Afropop Worldwide site
- T. Viswanathan: In Memoriam (https://web.archive.org/web/20061117163550/http://www.sruti.com/Nov02/mfeature.htm) from *Sruti* Magazine, Chennai, India

- Sangeethapriya: Indian Fine Arts (http://www.sangeethapriya.org)

"https://te.wikipedia.org/w/index.php?title=టి.విశ్వనాథన్&oldid=3819496" నుండి వెలికితీశారు

WIKIPEDIA
The Free Encyclopedia

T. Viswanathan

Tanjore Viswanathan (13 August 1927 – 10 September 2002) was a Carnatic musician specializing in the Carnatic flute and voice.

T. Viswanathan	
	
Background information	
Born	13 August 1927 Chennai, Tamilnadu, India
Died	10 September 2002 (aged 75) Hartford, Connecticut, U.S.
Genres	Carnatic music
Occupation	Musician
Instrument	Carnatic flute

Early life and background

Viswa, as T. (Tanjore/Thanjavur) Viswanathan is often called, was born in Madras, India. He was the grandson of the legendary Veena Dhanammal, considered one of the greatest players of Veena, the South Indian lute. His mother Jayammal (1890-1967) was a singer, and often provided vocal support at her daughter's dance performances.[1] Viswa's elder sister was T. (Tanjore/Thanjavur) Balasaraswati, the greatest exponent of Bharatanatyam (South Indian classical dance) in the second half of the 20th century.[2] His elder brother was the *mridangam* player T. Ranganathan (1925–1987).[3]

Though hailing from a highly esteemed musical family, at age eight Viswa sought the tutorship of Tiruppamparam Swaminatha Pillai, one of the innovators of the bamboo flute as an art musical instrument. At the time, Pillai lived in Tanjoor, about 200 miles from Madras, so Viswa left his parents' home to live and study with his teacher. He would practice for four hours a day, both before and after school. After a year, Pillai relocated to Madras, so Viswa returned to his family home but continued to study with Master Pillai for another 20 years.[2]

Career

Viswa combined the best musical traditions of his family and that of Swaminathan Pillai to play the flute in a uniquely vocal style, doing full justice to the lyric and lilt. In fact Viswa would very often put the flute down in the middle of his concerts and start singing, though he was not a trained voice artist. Viswa was a complete musician. He performed for dance as much as he performed pure music. His repertoire was wide and we may well have heard the last of many of the songs that he used to perform, in particular the songs of Muthuthandavar which were set to music by Swaminathan Pillai, and a host of Padams, Javalis and Tillanas that were the property of the Dhanammal family. He trained a number of students in India and abroad to sing, but just one student, T.R. Moorthy, on the flute.

Viswa was largely responsible for putting Jon Higgins on the carnatic stage, who became so popular as to be known as Higgins Bhagavathar among the rasikas of South Indian music. To teach foreign students, Viswa employed complex notations to represent the ornamentation/oscillation that is characteristic to South Indian music.[3]

He first came to the United States in 1958 on a Fulbright fellowship, studying ethnomusicology at the University of California, Los Angeles from 1958 to 1960, and later teaching there. He returned to India and was Head of the Department of Music at the University of Madras from 1961 to 1965. He settled in the United States in 1966, and also taught at the California Institute of the Arts.[2] Following the earning of his Ph.D. from Wesleyan University in 1975, he taught at that university for many years. Among his best known students were Anuradha Sriram, T.R. Moorthy, Jon B. Higgins, Douglas Knight and Ethnomusicologist David Nelson. While a majority of South Indian (Carnatic) flautists play with the 8-holed flute fashioned by T.R. Mahalingam (Mali), students of T. Viswanathan play with the 7-hole flute innovated by Swaminatha Pillai.

Viswanathan and his brother Ranganathan recorded the music for the Satyajit Ray documentary film *Bala* (1976), about their sister, the *bharatanatyam* dancer Balasaraswati.[2][4]

He died of a heart attack on 10 September 2002 in Hartford, Connecticut. He is survived by his wife Josepha Cormack Viswanathan, one daughter (Jayasri), and two sons (Kumar and Kerey).[3]

In 2004, Oxford University Press USA published a book co-authored by T. Viswanathan and Matthew Harp Allen, entitled *Music in South India: The Karnatak Concert Tradition and Beyond*, from the series *Experiencing Music, Expressing Culture*.[5]

Awards and honors

Viswanathan received some of the most prestigious awards in India, including Instrumental Musician of the Year (Kalaimamani) from the Government of Tamil Nadu (1978), the President's Award from the Sangeet Natak Akademi (1987), and the Madras Music Academy's Sangeetha Kalanidhi ("Treasure of Musical Art"), the highest award given to a South Indian musician (1988).[6]

In 1992, Viswanathan became the first Indian musician[3] to be awarded a National Heritage Fellowship by the National Endowment for the Arts, which is the United States government's highest honor in the folk and traditional arts.[7] Also in 1992, he received a research fellowship from the American Institute of Indian Studies.[2]

See also

- ***India portal***
- ***Music portal***

References

1. "Bharatanatyam legend T. Balasaraswati: The bells on her feet still echo" (https://indianexpress.com/article/express-sunday-eye/t-balasaraswati-the-bells-on-her-feet-still-echo-5240037/). July 2018.
2. Govenar, Alan (2001). "T. Viswanathan: Asian American Flute Player (South Indian)". *Masters of Traditional Arts: A Biographical Dictionary*. Vol. 2 (K-Z). Santa Barbara, CA: ABC-Clio. pp. 645–647. ISBN 1576072401. OCLC 47644303 (https://search.worldcat.org/oclc/47644303).
3. "Tanjore Viswanathan, 75, Indian Musician" (https://www.nytimes.com/2002/09/17/obituaries/17VISW.html?ex=1153195200&en=b00a7c5897248aab&ei=5070). *The New York Times*. 17 September 2002. Retrieved 2 December 2017.
4. "T. Viswanathan: South Indian Flute Master" (https://www.arts.gov/honors/heritage/t-viswanathan). *www.arts.gov*. National Endowment for the Arts. n.d. Retrieved 14 December 2020.
5. Viswanathan, T.; Allen, Matthew Harp (2004). *Music in South India: The Karnatak Concert Tradition and Beyond* (https://archive.org/details/musicinsouthindi00visw). New York: Oxford University Press. ISBN 9780195145908. OCLC 52240224 (https://search.worldcat.org/oclc/52240224).
6. Poursine, Kay (October 2002). "Profile: T Viswanathan (1927 – 2002)" (http://narthaki.com/info/profiles/profil20.html). *narthaki.com*. Retrieved 2 December 2017.
7. "NEA National Heritage Fellowships 1992" (https://web.archive.org/web/20200629085045/https://www.arts.gov/honors/heritage/year/1992). *www.arts.gov*. National Endowment for the Arts. Archived from the original (https://www.arts.gov/honors/heritage/year/1992) on 29 June 2020. Retrieved 14 December 2020.

External links

- T. Viswanathan (https://www.allmusic.com/artist/mn0003035224) at AllMusic
- T. Viswanathan (https://www.discogs.com/artist/Tanjore+Viswanathan) discography at Discogs
- T Viswanathan page (http://www.musicalnirvana.com/carnatic/t_viswanathan.html) at MusicalNirvana.com site
- T. Viswanathan page (http://dpnelson.web.wesleyan.edu/viswanathan.html) from David Nelson site
- T. Viswanathan tribute (https://web.archive.org/web/20120217131055/http://www.afropop.org/multi/feature/ID/148/Viswanathan+Dies) from Afropop Worldwide site
- T. Viswanathan: In Memoriam (https://web.archive.org/web/20061117163550/http://www.sruti.com/Nov02/mfeature.htm) from *Sruti* Magazine, Chennai, India
- Sangeethapriya: Indian Fine Arts (http://www.sangeethapriya.org)

Retrieved from "https://en.wikipedia.org/w/index.php?title=T._Viswanathan&oldid=1282710714"